18వ వసంతంలోకి
సూర్య
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

# కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం



2లో



# అన్నమాచార్య యూనివర్సిటీ అక్రమ కట్టడాలు కూల్చివేత

అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం గత కొన్ని ఏళ్ళుగా చెరువు తొట్టిలను ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాలను, ప్రహరీ గోడలను రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సోమవారం తొలగించారు.



ఎన్నో ఏళ్లుగా అన్నమాచార్య విద్యాసంస్థలు అడ్డుపెట్టుకొని నిర్మించిన అక్రమ గోడలు బద్దలయ్యాయి. ఇక్కడితో ఆపకుండా చెరువుల్లో, చెరువు తొట్టెల్లో , ప్రభుత్వ స్థలాలలో మిగతా 2లో

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



**-ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**-పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్**

**-ఆర్యవైశ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీభరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు రాయచోటి పట్టణంలోని గాంధీబజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుంద న్నారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ పిలవంగానే రాయచోటి పట్టణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నానన్నారు.గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్యవైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవచ్చునన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. కూటమి మిగతా 2లో



## ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పుట్టా

**మైదుకూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రచెరువులో లక్ష చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మత్స్యకారులు పేద బడుగు బలహీనవర్గాల జీవనభృతి కోసం ఈరోజు మైదుకూరు ఎర్ర చెరువులో చేప పిల్లలను వదలడం జరుగుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ ఎర్ర చెరువులో చేప పిల్లలను వదిలామని కానీ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ పేదల కోసం లక్ష చేప పిల్లలను వదులుతున్నామని అవి పెరగడానికి అవసరమైన నీటిని కూడా ఎస్సార్ వన్ ద్వారా ఎర్ర చెరువు నింపుతున్నామని అన్నారు. మైదుకూరు అభివృద్ధి చెందడానికి అన్ని మిగతా 2లో





## కల్లుగీత కులాలకు మద్యం దుకాణాల లైసెన్సల జారీ

**-లాటరీ పద్ధతిలో పారదర్శకంగా దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కులాలకు సంబంధించి జిల్లాకు కేటాయించిన 11 మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా లైసెన్స్ జారీ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యంత పారదర్శకంగా కల్లుగీత కులాలకు సంబంధించి జిల్లాకు ప్రకటించిన మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను కలెక్టర్ లాటరీ తీశారు. లాటరీలో మిగతా 2లో

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**-అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**

**- జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**

**కడప, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి మిగతా 2లో



## అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలి

### -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకట రెడ్డి గారి పల్లె లో సోమవారం సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు ముందుగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అధిక సంఖ్యలో నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నాయకుల నుండి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజక వర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు తాగునీటి పరిష్కారం కోసం బోర్లు వేయడం వీధి లైట్లు ఏర్పాటు చేసి ప్రతిగ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## మహా సంప్రోక్షణం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** స్థానిక మండలంలోని ఉర్లగడ్డ పోడు కాపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామస్వామి దేవాలయం నందు ద్వితీయ పుష్కర అష్ట బంధన కుంభాభిషేకం కార్యక్రమంలో రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రెసిడెంట్ శివారెడ్డి, సర్పంచ్ ఆర్ వి రమణ, ఓబుల్ రెడ్డి గౌతమ్ రెడ్డి మురళి వెంకటరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు శ్రీలక్ష్మీ కామేశ్వరస్వామి ఆలయంలో కోటి దీపోత్సవం



వాల్మీకిపురం,మేజర్ న్యూస్ : వాల్మీకిపురం కోనేటి వీధిలో వెలసిన శ్రీలక్ష్మీ కామేశ్వరస్వామి దేవస్థానము నందు రేపు అనగా బుధవారం మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని కోటి దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహింపబడునని ఆలయ అర్చకులు గోనవరం శ్రీనివాస్ స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలచిన వారికి కొంగుబంగారమై భక్తుల కోరికలను తీర్చుతూ విరాజిల్లుతున్న శ్రీ కామేశ్వర స్వామి భగవత్ ప్రీతికై లోక కళ్యాణార్థమై కోటి దీపోత్సవం దైవప్రేరణచే సంకల్పించినామన్నారు. కావున భక్తాదులు ఈ గొప్ప అవకాశమును వినియోగించుకొని ఈశ్వరానుగ్రహం పొందగలరని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9703174317 అనే నెంబరును సంప్రదించాలన్నారు.

## మరణించిన హెూమ్ గార్డ్ భార్య కు నియమకపత్రం



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు సతీమణికి హెూంగార్డు నియామక పత్రం అందచేసిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన యం.వెంకటరమణ (హెచ్ జి 377) సతీమణి యం.రెడ్డి కుమారికి కారుణ్య నియామకం క్రింద హెూంగార్డు గా నియామక పత్రాన్ని జిల్లా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు వారి కుటుంబ యోగ క్షేమాలుఅడిగితెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం. వెంకటాద్రి గారు, హెూంగార్డు రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ పి.రాజా రమేష్, హెూంగార్డు ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసులు, దివంగత హెూంగార్డు కుమారుడు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువులో లక్ష చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పుట్టా

**(మొదటి పేజీ తరువాయి)**వనరులు చుట్టూ ఉన్నాయని అన్నారు. పెన్నా, కుందు,తెలుగు గంగ, కేసి కెనాల్, వంటి నీటి వనరులు ఉండడంతో పంటలు పండుతున్నాయని అన్నారు.

మైదుకూరు చుట్టూ నాలుగు వరసల జాతీయ రహదారులు ఉండడంతో రవాణా సౌకర్యానికి అందుబాటులో ఉందన్నారు. అన్ని వనరులను ప్రజలకు అందిస్తూ మైదుకూరును అన్ని రంగాలలో సశ్య శ్యామలం చేయడమే కాకుండా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**(మొదటి పేజీ తరువాయి)**పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎస్డీసిలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కులాలకు మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీ

**(మొదటి పేజీ తరువాయి)** ఎంపికైన వారికి మద్యం దుకాణాల లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కల్లుగీత వారికి సంబంధించి కేటాయించిన మద్యం షాపులకు ప్రభుత్వ నిబంధనల మేరకు జనవరి 27న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. ఈ మేరకు జిల్లాలో మొత్తంగా 135 మంది దరఖాస్తు చేసుకున్నార న్నారు. కల్లుగీత సామాజిక వర్గంలో ఉప కులాలైన గౌడ్, ఈడిగ, గౌడ, గౌండ్ల నాలుగు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలిటీలు, అలాగే మండలాలకు ఈ 11 దుకాణాలు కేటాయించ బడ్డాయని చెప్పారు.

ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న ప్రతినిధుల సమక్షంలో వీడియోగ్రఫీ చేస్తూ లాటరీ నిర్వహించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సహాయ సూపరింటెండెంట్ వై.జోగేంద్ర, ఇన్స్పెక్టర్ యల్లయ్య, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల సమస్యలలో 306 పరిష్కారం.:తహసిల్దార్ హరికుమార్

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం లో జరిపిన రెవెన్యూ గ్రామ సదస్సులలో 1089 సమస్యలు తమ దృష్టికి రాగా 306 సమస్యలు పరిష్కరించామని ఇంకా 778 సమస్యలు పరిష్కరించాల్సి ఉందని తాసిల్దారు హరికుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సదస్సులలో రైతుల నుండి ముటేషన్, జాయింట్ భూముల పరిష్కారం, పాస్ పాస్ బుక్కులలో భూములు తక్కువ, ఎక్కువ ఎంట్రీ,పాత పాస్ బుక్కులు కావాలని ఇంకా పలు రకాల సమస్యలు వచ్చాయని వీటిపై అధ్యయనం చేస్తున్నామని త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. రైతులకు బ్యాంకులలో రుణ సౌకర్యం సౌలభ్యం కోసం ల్యాండ్ హెూల్డింగ్ సర్టిఫికెట్లు అడిగిన వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫ్రీ హెూల్డ్ భూములు రిజిస్ట్రేషన్ లపై అధ్యయనం చేయగా 18 రిజిస్ట్రేషన్లకు గాను ఏడు రిజిస్ట్రేషన్లు కరెక్ట్ గా ఉన్నాయని 11 సమస్యాత్మకంగా



ఉన్నాయని వీటిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలన చేయనున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె వన్, తంబళ్లపల్లె టు లేఔట్లలో గతంలో కేటాయించిన ఇంటి పట్టాల లబ్ధిదారుల ఎంపిక పై సర్వే నిర్వహించి ప్రతి అర్హుడైన నిరుపేదకు ఇంటి పట్టా మంజూరుకు కృషి చేస్తామన్నారు.

## కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం టిటిడి ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం ఆగమ శాస్త్ర పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్ , రమేష్ లు మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు, అన్నమయ్య సంకీర్తనలు వేలాది భక్తుల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణోత్సవానికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి, కల్పన రెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, అరుణ దంపతులను వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత స్వామి వారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి పలు రకాల పుష్పాలంకరణ తో ధూప దీప నైవేద్యాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు, కర్పూర హారతులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మహిళల కోలాటం, గోవింద నామం, అన్నమయ్య సంకీర్తనలు, భజన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, చెరువు సంఘం అధ్యక్షుడు ఆదిరెడ్డి, రెడ్ల సంఘం అధ్యక్షుడు తరుగు శివారెడ్డి, సోమశేఖర్, శివరాం, ఆనంద నాయుడు, రవిచంద్ర, జయరాం రెడ్డి, కేశవరెడ్డి,జయరామి రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు,సుధాకర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్‌లో గెలుపొందిన వ్యక్తిని అభినందించిన మంత్రి

### -ఏపీలో మొదటి గోల్డ్ మెడలిస్ట్ షేక్ మహమ్మద్ యూసుఫ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం, తంబళ్లపల్లె పట్టణానికి చెందిన చెందిన మహమ్మద్ యూసుఫ్ నేపాల్ లో ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో ఇండియా పాకిస్తాన్ పై జరిగిన షూటింగ్ బాల్ లో ఇండియా తరఫున ఆడి గెలుపొందారు. దీంతో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారి షూటింగ్ బాల్ లో గోల్డ్ మెడల్ సాధించిన షేక్ మహమ్మద్ యూసుఫ్ భాషను అభినందించారు. షూటింగ్ బాల్ లో మహమ్మద్ యూసుఫ్ ఇండియా తరఫున ఆడి మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని మహమ్మద్ యూసుఫ్ భాష ఇలాంటి మరిన్ని క్రీడా పోటీలలో పాల్గొని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించా లన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంత్రులు ప్రారంభించారు.

## అక్రమ కట్టడాలు కూల్చివేత

**(మొదటి పేజీ తరువాయి)**నిర్మించిన, నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగించి అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రజల కోరుతున్నారు. మొత్తానికి మొదటిసారిగా అన్నమాచార్య యూనివర్సిటీ అక్రమ కట్టడాలు కూల్చివేత శుభ పరిణామం.

# మిట్స్ కళాశాల విద్యార్థుల అద్భుత ఆవిష్కరణ

– క్యూబాయిడ్ రకం 3డి ప్రింటర్ రూపకల్పన – అభినందించిన కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) విద్యార్థులు 3డి ప్రింటింగ్ టెక్నాలజీ రంగంలో అద్భుతమైన ఆవిష్కరణను తయారు చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.సోమవారం అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్.భాస్కరన్ మార్గ దర్శకత్వంలో,విద్యార్థులు ఆర్.మణికంఠ, ఆర్.నవీన్, ఆర్.రవికిరణ్‌రెడ్డి,ఎస్.అరవింద్ యు. మాబుసుభాన్ కేవలం రూ.20 వేల సరసమైన ధరకు "రామన్స్ ప్రకల్ప్ 3డి ప్రింటర్" అనే వినూత్న క్యూబాయిడ్–రకం 3డి ప్రింటర్‌ను విజయవంతంగా అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.అతి తక్కువ ధరతో ఈ 3డి ప్రింటర్ అధిక నాణ్యత పనితీరు మరియు అధునాతన లక్షణాలను అందిస్తుందని,దీని అత్యంత ముఖ్యమైన కార్యాచరణలలో ఒకటి ఆటో–పాజ్ ఫీచర్ అని అన్నారు.ఇది అవసరమైనప్పుడు ప్రింటర్ ఆటోమేటిక్ (స్వయం చాలకం)గా పనితీరును ఆపడానికి అనుమతిస్తుందని,వినియోగదారులు తుది ఉత్పత్తిని ప్రభావితం చేయకుండా సర్దుబాట్లు చేయడానికి ఫిలమెంట్‌ను మార్చడానికి వీలు కల్పిస్తుందన్నారు.ఈ 3డి ప్రింటర్ విద్యార్థులు, విద్యావేత్తలు, చిన్న వ్యాపారాలు సాంకేతిక ఔత్సాహికులకు అతి తక్కువ ధరతో అందుబాటులో ఉంటుందన్నారు. అధునాతన తయారీ డిజైన్,దీని కాంపాక్ట్ సైజు తేలికైన డిజైన్ తరగతి గదుల నుండి ప్రొఫెషనల్ వర్క్‌స్పేస్‌ల వరకు విభిన్న వాతావరణాలలో వినియోగానికి వీలుగా ఉంటుందన్నారు.ఫ్యూజ్డ్ డిపాజిషన్ మోడలింగ్ (ఎఫ్డిఎం) 3డి ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి పాలీలాక్టిక్ యాసిడ్ (పీఎల్ఏ)తోస్టెయిన్‌లెస్–స్టీల్‌వైర్ మెష్‌ను బలోపేతం చేయడం ద్వారా దాని యాంత్రిక లక్షణాలను మెరుగుపరచడంలో విద్యార్థులు అద్భుతమైన పురోగతిని సాధించిందనన్నారు.ఈ ఖర్చు–సమర్థవంతమైన స్థిరమైన పరిశోధన అధునాతన 3డి ప్రింటింగ్ టెక్నాలజీతో సాంప్రదాయ పదార్థాలను కలపడం యొక్క అపారమైన సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.మరింత సమర్థవంతమైనపర్యావరణఅనుకూలఉత్పత్తి పద్ధతులకు మార్గం సుగమం చేయడం ద్వారా ఈ పురోగతి మెటీరియల్ సైన్స్‌ఇంజనీరింగ్ యొక్క భవిష్యత్తుకు దోహదం చేస్తుందన్నారు.ఈ వినూత్న పరిశోధనలు చేసిన విద్యార్థులను విభాగాధిపతిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,డాక్టర్ సి.యువరాజ్ తదితరులు అభినందనలు తెలియజేశారు..

## రక్తదానానికి మించిన విలువైన సహాయం ఏదీ లేదు



డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటిరూరల్,మేజర్‌న్యూస్ :** నిన్న రాత్రి 12:30 గంటల సమయంలో అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఓ ప్రవైట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పావని అనే స్త్రీకి రక్తం(AB+) రక్తము అవసరం అనిపేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్‌మోటీ వేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ సంప్రదించగా మక్ సూద్ అనే యువ కుడుచే వెంటనే స్పందించి దీప బ్లడ్ బ్యాంక్ కి నందు (AB+) రక్తము దానము చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కమిటి సభ్యులు అబుజర్, సమీర్, మహ మ్మద్ పాల్గొన్నారు.నేనుపిలవగానేవచ్చివెనువెంటనెస్వచ్ఛందముగా రక్తదానము చేసిన రియల్ హీరో మక్ సూద్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు

## బిఎస్ఎన్ఎల్ టెలికాం సభ్యుడిగా ఎస్.ఏ.కరీముల్లా నియామకం

– టెలికాం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా మాజీవక్ఫ్‌బోర్డుచైర్మన్‌ఎస్.ఏ.కరీముల్లా బిఎస్ఎన్ఎల్ టెలికాం సభ్యునిగా నియమితుల య్యారు. ఎస్.ఏ. కరీముల్లా గత ప్రభుత్వం, వైఎస్ఆర్‌సిపి పార్టీలో చురుగ్గా పనిచేశారు.పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా సేవలు అందిం చడంలో క్రియాశీలకంగా పనిచేశారు. దీంతో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి బిఎస్ఎన్ఎల్ టెలికాం సభ్యుడిగా పదవికి సిఫార్సు చేశారు.ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ సీఎం వై.ఎస్. జగన్,మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ సమన్వయ కర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. ముఖ్యంగా టెలికాం సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా రాజంపేట ఎంపీని మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



## జాతీయ నులిపురుగుల దినోత్సవం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంజాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల పాతచిట్వేలి నందు పాఠశాల లో చదువు తున్న విద్యార్థులందరికి మాత్రలను నమిలి మిగించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడుకామాటంవెంకటేశ్వర్లుమాట్లాడుతూఆరోగ్యమేమహా భాగ్యమని అన్నారుఆహార నియమాలు పాటించాలని ఆహారం తీసుకునేటప్పుడు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు మంచి ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి కలుషితమైన నీటిని వాడకుండా కాశి చల్లార్చిన నీటిని తాగాలి అన్ని రకాల ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పుడు ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారురక్త హీనత బారిన పడకుండా ఉండాలి అంటే నులి పురుగుల నివారణముఖ్యమనిఅందువలన ప్రతి విద్యార్థి నులిపురుగులు నివారణకు అల్బెండాజోలుమాత్రవేసుకోవాలన్నారు.కార్యక్రమంలోఆశాకార్యకర్త కన్యాకుమారిసహెూపాధ్యాయుడు శివన్నారాయణ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లాలో ఎన్.డి.డి ప్రోగ్రాం విజయవంతం

– ఇంచార్జి డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ శైలజ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఎన్.డి.డి. (జాతీయ నులి పురుగుల నిర్మూలన) కార్యక్రమం విజయవంతమయిందని ఇంచార్జి డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రం రాయచోటిలోని మాసాపేట–3 అంగన్వాడీ కేంద్రంలో విశ్వ భారతి స్కూల్ నందు మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలైన ఆల్బండజోల్ 400 మీ.గ్రా మాత్రల పంపిణీని లాం ఛనంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ శైలజ ప్రారంబిం చారు.అంతకుముందు ఆర్.బి.ఎస్.కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రతాప్ విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.జిల్లా వ్యాప్తంగా ఈరోజు 97.25 శాతం పూర్తి చేశామని తెలిపారు.పాఠశాలకు గైర్హాజరు అయిన విద్యా ర్థులకుఈనెల మాప్ అప్ రౌండ్‌లో మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, పర్యవేక్షకులు ఈ కార్యక్రమంలో భాగంగా పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శ్రీనివాస్,డేటా ఎంట్రీ ఆపరేటర్ వీర నరసింహ, ఏ.ఎన్.ఎమ్ సలీమా,అంగన్వాడీ టీచర్ ఇర్షాద్ బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్ర పిల్లలకు సురక్షితం

జిల్లా ఆర్‌బియస్ కె అధికారి డా శివప్రతాప్



**పీలేరు మేజర్‌న్యూస్ :** నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని బాధ్యతతో నెరవేర్చి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించుటలో అందరూ సహకరించాలని జిల్లా ఆర్.బి.యస్.కె నిర్వహణ అధికారి డా: శివప్రతాప్ పిలుపునిచ్చారు.సోమవారం పీలేరు గ్రామీణ ప్రాంతాల్లో "డి–వార్మింగ్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా:శివప్రతాప్ పాల్గొని పిల్లలకు మంచి అలవాట్లతో నులిపురుగుల బారిన పడకుండా పిల్లలు తనను తాను ఎలా కాడుకోవాలో ? వివరించి, ముదుపుల వేముల, బోడుమల్లవారిపల్లి స్కూల్ మరియు అంగనవాడి పిల్లలకి మాత్రలు పంపిణీ చేసి అక్కడ టీచర్లకి ,ఆరోగ్య సిబ్బందికి కార్యక్రమ సక్సెస్ కి మెరుగైన సూచన సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డా: చంద్రశేఖర్ నాయక్, యం.ఇ. ఓ. పద్మావతి, హెచ్.ఇ. కొండయ్య,ఏఎన్ఎం రేణుక, వసుంధర,సి హెచ్ ఓ నాగముత్యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17న తలపెట్టిన సేవ్ ఎర్త్ – నో వార్ ర్యాలీని జయప్రదం చేద్దాం

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భూమాతను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత,యుద్ధాల వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 17న మదనపల్లి పట్టణంలో తలపెట్టిన సేవ్ ఎర్త్ – నో వార్ ర్యాలీని జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్స్ తో జరిగిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం విపరీతంగా పెరిగిపోయిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయన్నారు.రోజురోజుకు పెరిగి పోతున్న వాతావరణ కాలుష్యంతో మానవాళి మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా యుద్ధాల వల్ల అనేక నష్టాలు జరుగుతాయన్నారు. ఇటీవల రష్యా – ఉక్రేయిన్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో వేలాది మంది మృతి చెందడం,అపార నష్టం వాటిల్లడమే ఇందుకు నిదర్శనమన్నారు. వీటన్నింటిపై మదనపల్లి నుండి ఓ మంచి సందేశం ప్రజలకు ఇవ్వడమే ఈ ర్యాలీ ఉద్దేశ్యమన్నారు. అనం తరం విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూఓవైపుప్రజాసమస్యల పరిష్కారానికి, మరోవైపు సమాజ శ్రేయ స్సుకు దోహదపడే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎమ్మెల్యే జహా తన ప్రత్యేకతను చాటుతున్నారని కొనియాడారు. ఇటువంటికార్యక్రమాల ద్వారా సమాజానికి, ప్రజలకు మంచి సందేశాన్ని ఇవ్వ వచ్చునన్నారు. కావున ఈ నెల 17 అనగా (సోమవారం) పట్టణం లోని టిప్పు సుల్తాన్ మైదానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే సేవ్ ఎర్త్ – నో వార్ ర్యాలీలో అన్ని పాఠశాలలు, కళాశాలవిద్యార్థులు పాల్గొని విజయ వంతంచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

# మంత్రి టిజి భరత్‌కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘన స్వాగతం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ రాయచోటి పర్యటన సందర్భంగా ఆదివారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనకు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి టిజీ భరత్ రాయచోటి పట్టణం లోని గాంధీ బజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం ప్రారంభోత్సవానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మంత్రి టీజీ భరత్ కు పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు.

# 24 ఏళ్ల తర్వాత పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

– పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకొని సందడి చేసిన స్నేహితులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని హోప్ హైస్కూల్ నందు 2001-2002 సంవత్సరములో 10వ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం పాఠశాల నందు కలుసుకున్నారు.దాదాపు 24 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో పాల్గొని అప్పటి ఉపాధ్యాయులను కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు.గతంలో విద్యార్థులుగా ఉన్నప్పటికీ తీపిగుర్తులనునెమరువేసుకొని అప్పటికీ ఇప్పటికి విద్యార్థులలో చాలా మార్పులు వచ్చాయని,అంతేకాకుండానేడుటెక్నాలజీపెరగడంతో గురువులను గౌరవించడం లేదనిఆవేదనవ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలోనే ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయురాలునీత కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు సుగుణమ్మ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య ఎన్నికలలో గ్రంధే సత్యం ఘనవిజయం



**రాజంపేట మేజర్‌న్యూస్ :** రాజంపేట ఆర్యవైశ్య సంఘ ఎన్నికలలో గ్రంధే సత్యం ఘనవిజయం సాధించారు ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది అయితే ఇద్దరు అభ్యర్థుల మధ్యనే పోటీ నీవా నేనా అన్న రీతిలో హోరాహోరీగా సాగినది పోలింగ్ సమయం ముగిసే సరికి మొత్తం 493 ఓట్లకు గాను 444 ఓట్లు పోలైనవి మొత్తం ఏడు వార్డులకు ఆరు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం ఆయిన వార్డుల్లో 1,2,3,4,6,7 వార్డులు ఉన్నాయి. ఒకొక్క వార్డుకు ముగ్గురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. 5 వ వార్డులో పోటీ చేసిన సనిసెట్టి వెంకటేష్ కు 21 ఓట్లు రాగా ఈటమార్పురం సత్యం కు 12ఓట్లు,తుమ్మలపెంటసుబ్బారావుకి10ఓట్లు, పచ్చిపులుసు కాశీవిశ్వేశ్వర రావుకు 6 ఓట్లు వచ్చాయి. అతి తక్కువ వచ్చిన కాశీవిశ్వేశ్వర రావు ఓటమి పాలయ్యారు ఆర్య వైశ్య సంఘం ఎన్నికల్లో గ్రంధే సత్యం ద్వితీయ పర్యాయం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ఘనవిజయం సాధించడంతో గ్రంధే సత్యం వర్గీయులు,అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.



# పిల్లలు ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

డిఎంహెచ్ఓ నాగరాజు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో మండల వైద్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఎం హెచ్ ఓ నాగరాజు, రావడం జరిగింది. ఈ సమావేశంలో నులి పురుగుల నిర్మూలన గురించి విద్యార్థులతో డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, మంచి విద్యతోపాటు ఆహారపు అలవాట్లు, ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.భోజనానికిముందు మలవిసర్జన కు వెళ్ళినట్లయితే సబ్బుతో తమ చేతులను శుభ్రంగా కడుకోవాలని చేతి వేళ్లకు గోర్లు ఉన్నట్లయితే తొలగించుకోవాల న్నారు. అంతేకాకు ండా కాళ్లకు చెప్పులు ధరించా లని, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన ,మూత్ర విసర్జన చేయ కుండా మరుగు దొడ్లల్లోకి వెళ్లాలని పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఆరోగ్య విద్య వంటి విషయాలను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉండే విధంగా చూసు కోవాలన్నారు. 01 నుంచి 02 సంవత్సరాల లోపు పిల్లలకు 200 మిల్లీగ్రాములు, 03 సంవత్సరముల నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 400 మిల్లి గ్రాములు చొప్పున ఆల్బెండ జోల్ మాత్రలను మధ్యాహ్నంభోజనంతర్వాతఉపయోగించు కోవాల న్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఆయన స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను అం దించడం జరిగింది. కార్యక్రమంలో వైద్యశాలవైద్యాధికారిని హిమ శ్వేత, సిహెచ్ఓనాగరాజురావు,వైద్యశాలసూపర్వైజర్ భాష, నవీన్‌కుమార్, వెంకట రమణ,వెంకట సుబ్బ య్య, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,అంగన్వాడీలు, పాఠ శా లఉపాధ్యాయులుతదితరవైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# తంబళ్లపల్లె మండలం అభివృద్ధికి సహకరిద్దాం



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 10 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా సమన్వయంతో అభివృద్ధికి పరస్పరం సహకరిద్దామని తంబళ్లపల్లె ఎంపీపీ భర్త నారాయణరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జరిగే మండల సర్వసభ్యసమావేశానికిప్రతిఒక్కరూసహకరించాలనిమండలంలో పేరుకు పోయిన సమస్యలను అధికారుల సహకారంతో పరిష్కరిద్దామని ప్రజల సేవకోసంకలసి వస్తామని తెలిపారు. ఆయనతోపాటు మండల కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఎంపీటీసీ సరోజమ్మ, ఆనంద రెడ్డి ఉన్నారు.

# కృష్ణంపల్లి పాఠశాలను హరితవనములా తీర్చిదిద్దుతాం



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం టీ. కమ్మపల్లి పంచాయతీ లోని కృష్ణంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు మండల విద్యాశాఖ అధికారి శ్రీ చక్రధర రాజు విచ్చేసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన యలమనేని చిన్న వెంగమ్మ కుమారుడు యలమనేని. రమేష్ (అమెరికా) దాదాపు 60 వేల రూపాయలు వెచ్చించి పాఠశాల ఆట స్థలమంతా కూడా మట్టి తోలించి చదును చేయించి విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసం కోసం తోడ్పడి నందుకు అతనికి ధన్యవాదాలు చెప్పడం జరిగింది. యలమనేని రమేష్ మాట్లా డుతూ నేటి తరం పిల్లలంతా కూడా సెల్ ఫోను లలో గేమ్స్ ఆడుకుంటూ వారంతా మా నసికంగా బలహీనులవుతున్నారని నేటి విద్యార్థుల ను ఆటపాటలతో శారీరకంగా మానసికంగా దృఢంగా తయారు చేయడం కోసం ఈ విధంగా తమ రుణం తీర్చుకున్నానని చెప్పడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఆవరణమంతా పచ్చని మొక్కలు పెంచితే అవి భావితరాలకు మంచి చేస్తా యనే ఉద్దేశంతోబొక్కసం. ఆర్కే(లాయర్) ఆధ్వర్యం లో 23 రకాల పండ్ల మొక్కలు దాదాపు పదివేల రూపాయలు వెచ్చించి సహకరిం చినటువంటి దాతలు బొక్క సం ఆర్కే, సోమ రామచంద్రయ్య , సూరినేని రవీంద్ర యాదవ్ వీసం లోకేశ్వర్ రెడ్డికి పాఠశాల చైర్మన్ పసుపులేటి రవి ధన్యవాదాలు చెప్పడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన బొక్కసం. ఆర్కే మాట్లాడుతూ మేము మా పాఠశాలను ,మా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు సివి రమణమూర్తి సహోపాధ్యాయులు ఎన్ విశ్వనాథ్ లు పాఠశాలకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాఠశాలకో-ఆప్టేడ్ మెంబర్ యన మల సుబ్బయ్య, అంగన్వాడీ టీచర్ చంద్రమ్మ, నారే రమేష్,నారే.వెంకటసుబ్బయ్య,నారే సుబ్బరాయుడు, తోటసులోచన,షేక్‌పాపుల్‌సాహెబ్, తోట వెంకటేష్, తోట రవయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూ సమస్యలు,రైతు సమస్యలపై దృష్టి సారించండి

– వీఆర్వోలకు తహసిల్దార్ ధనుంజయులు ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మండలంలో నెలకొన్న రైతు సమస్యలు, భూ సమస్యలపై దృష్టి సారించాలని విఆర్వోలు,రెవెన్యూ సిబ్బందికి మదనపల్లె తహసిల్దార్ కే.ధనంజయలు ఆదేశించారు.సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో గతంలో అందిన భూఫిర్యాదులతోపాటు ప్రస్తుతం అందుతున్న ఫిర్యాదులను సత్వరమే పురస్కరించాలన్నారు. ముఖ్యంగా భూమి తగాదాలను పరిష్కరించాలని, రైతులు,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల న్నారు.ఇందులో భాగంగా పొన్నిటిపాలెం పంచాయతీ,బంగారు కొత్తపేట వాసులు కొన్ని దశాబ్దాలుగా తమ పల్లెకు దారి సమస్య ఉందని,దీనిపై పలు మార్లు అధికారులకు అర్జీలు అందజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని,ఇప్పటికైనా దారి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన ఒకటి,రెండు రోజులలో సంబంధిత విఆర్ఓ,సర్వేయరును పంపించి దారిసమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు.



# గ్రామాలలో శరవేగంగా మౌలికసదుపాయాల కల్పన

– ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం కొత్తవారిపల్లి పంచాయతీ, రెడ్డివారిపల్లె నందుత్రాగునీటిఅవసరాలుతీర్చడానికి ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ప్రజలకు అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం చేతకాని విధానాలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పంచాయతీ రాజ్ వ్య వస్థను నిర్వీర్యం చేశారని, పంచా యతీనిధులన్నీ పక్కదోవ పట్టించా రని విమ ర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేకచర్యలుతీసుకుంటు న్నారన్నారు. సర్పంచులకే సర్వా ధికారాలు ఇచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసు కొస్తున్నారని కొని యాడారు. మదనపల్లి నియోజ కవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నాయని,సంక్షేమ పథకాలు ప్రజలందరికీసకాలంలోఅందిస్తున్నామని తెలి పారు. ముఖ్యంగా సిసిరోడ్లు, మురుగు నీటికాలువల ఇతర మౌలికసదుపాయాలకల్పనకు తొలి ప్రాధా న్యతనిస్తూ తగినన్ని నిధులు మంజూరు చేస్తున్నామ న్నారు. ము న్ముందునియోజకవర్గాన్ని మరింత అభి వృద్ధిచేస్తానని ఆయనస్పష్టంచేశారు.కార్యక్రమంలో టిడిపి నాయ కులునవీన్‌చౌదరి,రెడ్డి రాంప్రసాద్, చల్లా నరసింహులు,ప్రసాద్‌నాయుడు,మిట్టపల్లి రాజుపాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన బీటెక్ రవి





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదినాన్ని పురస్కరించుకొని టిడిపి కార్యాలయంలో శుభాకాంక్షలు వెల్లువ వెల్లి విరుసగా, వాటిలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది సిఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన రూ. 14,61,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేడు పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధీ సి ఎం ఆర్ ఎఫ్ పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుంది. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉంది అని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మండలంలో ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు



లింగాల మేజర్‌న్యూస్: పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను లింగాల మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి పుట్టినరోజు వేడుకలను లింగాల మండలంలో నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పులివెందుల టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా లింగాల హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్‌కి అవసరమైన పెన్నులు పెన్సిల్లు మొదలగునవి విద్యార్థులకు అందజేశామన్నారు. మా బీటెక్ రవి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. లింగాల టిడిపి ఇన్చార్జ్ యమునూరు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవి అన్న జన్మదిన వేడుకలు సందర్భంగా లింగాల మండల కేంద్రమైన లింగాల గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపాల్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ, సాయి, రాజగోపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతోనే నులిపురుగులు సంక్రమిస్తాయి

## డాక్టర్ పి.కావ్య మాధురి



చాపాడు మేజర్‌న్యూస్: అపరిశుభ్రతతోనే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయని డాక్టర్ పి. కావ్యమాధురి తెలిపారు. పిల్లల్లో రక్తహీనతను నివారించి పోషకాహార ఉపయోగితను మెరుగు పర్చేందుకు తప్పని సరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని డాక్టర్ తెలియజేశారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ఉచితంగా నులిపురుగుల నివారణ మాత్రలు అల్బెండజోల్ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేయడం జరుగుతుందనీ పేర్కొన్నారు. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని,గోర్లు పెరిగినప్పుడు వాటిని కత్తిరించుకోవాలని,అలా చేయకపోవడం వల్ల వాటిలో మట్టి చేరి అనారోగ్యానికి కారణమవుతాయన్నారు. పరిశుభ్రమైన నీరు తాగాలని. బహిరంగ ప్రవేశాల్లో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుకోవాలని. కూరగాయాలను శుభ్రమైన నీటితో కడగాలని. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచాలన్నారు. నులి పురుగుల వల్ల పిల్లలకు అనేక అనర్థాలు కలుగుతాయని. ముఖ్యంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు వారిలో నులిపురుగులు ఉంటే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు.నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులని. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పిల్లలలో సాధారణంగా మూడు రకాల నులిపురుగులు కనబడే అవకాశం ఉందని అవి ఏలిక పాములు, నులిపురుగులు,కొంకి పురుగులు ఉంటాయని వీటిని నిర్మూలించేందుకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు 400 ఎంజీలో సగం 200 ఎంజీ మాత్రను వేసుకోవాలని మిగతా వారు 400 ఎంజీ మాత్రను వేసుకోవాలని సూచించారు. మాత్రను బాగా నమిలి. భోజనం తర్వాత వేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒకో రోజు లేదా రెండు రోజుల్లో నులిపురుగులు ఉన్నట్లయితే మల విసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయన్నారు.ఐదు, ఆరు, ఏడు నెలల గర్భిణీలకు సైతం ఈ డీవార్మింగ్ టాబ్లెట్‌లు వేసుకోవచ్చని తెలిపారు. అనంతరం డాక్టర్ పి. ఓబులేసు మాట్లాడుతూ మాత్రలు అందించటానికి వచ్చిన ఆరోగ్య సిబ్బందికి సహకరించవలయునని. మాత్రలు నేరుగా మింగకూడదని. తప్పని సరిగా మాత్రలు ముందుగా చప్పరించి తరువాత మిగిలిన మాత్రను నమిలి మింగవలెనని ప్రతీ చోట శుభ్రమైన తాగు నీరు త్రాగడానికి వుంచాలాన్నారు. ప్రతీ విద్యార్థి మాత్రను చప్పరించి, నమిలి మింగే విధంగా వ్యక్తిగతంగా గమనించగలరు. ఏ విద్యార్థి మాత్ర ను ఉమ్మి వేయకుండా చూడాలన్నారు. ధీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న విద్యార్థులకు మాత్రలు అందించకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య, సూపర్ వైజర్ ప్రసాద్, ఏఎన్‌యంలు శాంతకుమారి, సుజాత, యం.ఎల్.హెచ్ పి.కీర్తి, ఆశా కార్యకర్త పోతులూరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మైదుకూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీరాములు తదితర సిబ్బంది కళాశాలలోని విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత మీద ఆధారపడి ఉంది యువత భద్రత చాలా కీలకం కనుక తల్లి దండ్రులు అధ్యాపకులు యువత మీద పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలి అన్న తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలంటే రోడ్ సేఫ్టీ చాలా ముఖ్యం అని తెలిపారు. డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొబైల్ రైడింగ్, జిగ్ జాగ్ డ్రైవింగ్, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయటం, పరిమితికి మించిన వేగంతో ప్రయాణించటం, శిరస్రానం లేని ప్రయాణం ప్రమాదకరమని తెలియజేశారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జీబ్రా క్రాసింగ్‌ల వద్ద నిదానంగా గమనించి ప్రయాణించాలని తెలియజేశారు. విద్యార్థులు తమ కళాశాల వద్ద బస్సులు నిలపకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలుపుగా, కచ్చితంగా తమ సిబ్బందికి తెలియజేసి ఇక్కడ ప్రమాదాలను నిరోధించడం, స్పీడ్ బ్రేకర్ రిక్వెస్ట్ స్టాప్ సౌకర్యాలను కలుగ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ నిబంధనలను అనుసరించి విధిగా తమ బాధ్యతగా ప్రవర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి, శ్రీమతి అనురాధ లక్ష్మి డాక్టర్ నవ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ నరసింహారావు, సుబ్బరాయుడు, చిన్న రాయుడు శ్రీనివాసులు తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చౌకదుకాణాల్లో ఖచ్చితమైన కొలతతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయండి

## వైకాపా మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ చౌక దుకాణాల్లో నాణ్యమైన , ఖచ్చితమైన కొలతతో నిత్యావసర సరుకులను పంపిణీ చేయవలసిందిగా వైకాపా మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జి నాగిరెడ్డి, మరియు వైకాపా నాయకులు పీవీ రాఘవరెడ్డి లు ఖాజీపేట మండల తహసీల్దార్ ను కోరారు. సోమవారం నాడు వారు ఖాజీపేటలో తహసిల్దార్ ను కలసి ఖాజీపేట మండలంలోని చౌక దుకాణాల డీలర్ల అన్యాయ అక్రమాలపై ఫిర్యాదు చేశారు. మండలంలోని కొంతమంది చౌక దుకాణం డీలర్లు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులైన బియ్యము ఇచ్చేటప్పుడు రెండు కేజీల వరకు తక్కువ ఇస్తున్నారని తెలిపారు . ఎందుకిలా తక్కువ ఇస్తున్నారని లబ్ధిదారులు రేషన్ బండి వారిని అడుగగా మాకు బ్యాక్లాగ్ ఉంది అందుకే తక్కువ ఇస్తున్నామని నిర్లక్ష్య పూరిత సమాధానాలు ఇస్తున్నారన్నారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో పురుగులు పట్టిన సరుకులను పంపిణీ చేస్తున్న విషయాన్ని తాహసిల్దార్ దృష్టికి తీసుకొని వచ్చారు. జరుగుతున్న అన్యాయ అక్రమాలపైన విచారణ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా తహసిల్దార్ ని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన తహసిల్దారు అలాంటి అక్రమాల ఏదైనా జరిగి ఉన్నచో అలాంటిడీలర్ల పైన తగు చర్యలను తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత-జనసేన ఇన్చార్జ్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల తెలుగు బిడ్డ ప్రతి ఒక్కరి ఆదర అభిమానాలు సంపాదించుకున్న పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి 55వ జన్మదిన పురస్కరించుకొని పులివెందుల పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సమ్మద్ మరియు పులివెందుల జనసేన ఇన్చార్జ్ సయ్యద్ ఉమర్ లు బీటెక్ రవిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఇంతటి ఆధార అభిమానం సంపాదించుకున్న బీటెక్ రవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్రాయపేటలో ఘనంగా బీటెక్ రవి జన్మదిన వేడుకలు



చక్రాయపేట, మేజర్‌న్యూస్: పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు చక్రాయపేటలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎర్రబొమ్మనపల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్బీఆర్ (భాస్కర్ రెడ్డి) ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు కేక్ తినిపించి సంబరాలు చేసుకున్నారు.వెంకట రామిరెడ్డి, మునిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, పట్టెం అశోక్, నాగేష్ ,వెంకట్ రెడ్డి, నరసింహులు వీరభద్ర నాయుడు, గణేష్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, వేంపల్లి శివారెడ్డి, వేంపల్లి హేమంత్ రెడ్డి, లోమడ గంగిరెడ్డి చక్రాయపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బీటెక్ రవి అభిమానులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గండి ఈవో జె.వెంకటసుబ్బయ్య పై గవర్నర్‌కు ఫిర్యాదు



వేంపల్లి మేజర్ న్యూస్: కడప జిల్లా చక్రాయపేట మండలం మారెళ్ళ మడక గ్రామం గండిక్షేత్రం ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకటసుబ్బయ్యపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు డిజిటల్ లెటర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు గండిచేర్మెన్ కావాలి కృష్ణ తేజ ఒక ప్రకటనలో తెలిపారు. గండి క్షేత్రానికి జులై 2024లో తాత్కాలిక ఈవో జె. వెం కటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి తరచూ ఆంధ్ర ప్రదేశ్ దేవా దాయ ధర్మాదాయ శాఖ చట్టం -1987 లోని నియమ నిబంధనలకు వ్యతిరేక కార్యక్రమాలు కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను అతనిపై శాఖా పరమైన విచారణ జరిపించి శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయానికి మహా కుంభా భిషేకమును జరిపించి ఆలయాన్ని పునర్ ప్రారంభించాలని లేఖలో గవర్నర్ కు విన్నవించినట్లు ఆలయ చైర్మన్ కావాలి కృష్ణ తేజ మీడియాకు తెలిపారు.

# శత సహస్ర సూర్య నమస్కార ప్రదర్శనలో ఆర్జీయూకేటీ విద్యార్థికి తృతీయ స్థానం



వేంపల్లి, మేజర్‌న్యూస్ :శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శనలో ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీ విద్యార్థి విజయ్‌కు అరుదైన గౌరవం దక్కింది.ఇటీవల తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట లో నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కార ప్రదర్శన కార్యక్రమంలో 1,484 మంది పాల్గొన్నారు. వారు మొత్తం 4,02,154 సూర్య నమస్కారాలు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి యోగాభ్యాసులు పాల్గొన్నారు. అధికంగా సూర్య నమస్కారాలు చేసిన వారిని ప్రత్యేకంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ ప్రదర్శనలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న విద్యార్థి విజయ్ అసాధారణ ప్రతిభను కనబరిచి తృతీయ స్థానం సంపాదించారు. విజయ్ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు ఎలాంటి ఆహారం మరియు విశ్రాంతి తీసుకోకుండా మొత్తం 1,456 సూర్య నమస్కారాలు పూర్తిచేసి, తన అద్భుతమైన పట్టుదల, క్రమశిక్షణ, మరియు మానసిక స్థిరత్వాన్ని ప్రదర్శించాడు.ఈ విజయంతో ఆర్జీయూకేటీ ఆర్.కె. వ్యాలీకి గొప్ప గౌరవం దక్కింది. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవి కుమార్, డీన్ రమేష్ కైలాస్ యోగా ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు విజయ్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

# ఘనంగా బిటెక్ రవి పుట్టిన రోజు వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లెలో ఘనంగా పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. సోమవారం టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నేత యాసిన్, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కేక్ ను ఏర్పాటు చేయడంతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అలాగే టిడిపి కార్యాలయం వద్ద టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ప్రాల్గొన్ని రక్తదానం చేశారు. అలాగే వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి మాతకు వెండి వస్తువులు వితరణ



వేంపల్లి, మేజర్‌న్యూస్ :వేంపల్లెలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వాసవి మాతకు 400 గ్రాములు వెండి ఆభరణాలు మేడా వీరభద్రయ్య ధర్మపత్ని సిద్దేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేడా చంద్రశేఖర్ (చందు) సమర్పించారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారికి రూ.40,000లు విలువ చేసే వెండి అభయాలు, పాసాంకుశాలు విరాళంగా సమర్పించడం అభినందనీయమన్నారు.అనంతరం వారికి అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఓటర్‌లిస్టు పైన విచారణ జరిపించాలి

## కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప సిటీ, మేజర్‌న్యూస్: కడప కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ, మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాల గురించి తీవ్రంగా విమర్శించారు. మహారాష్ట్రలో గత ఐదేళ్లలో చేరిన ఓటర్ల కంటే, కేవలం ఐదు నెలల్లోనే అధిక సంఖ్యలో ఓటర్లు చేరడం అనుమానాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల కౌటింగ్ సందర్భంగా శుక్ర వారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఎన్సీపీ-ఎస్పీ నేత సుప్రియా సూలే, శివసేన నేత సంజయ్ రౌత్ మహారా ష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల మధ్యకాలంలో 39 లక్షల ఓటర్లు కొత్తగా చేర్చబడటం పలు అనుమానాలకు తావిస్తున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్నారు. కానీ ఇంతవరకు ఎలక్షన్ కమిషన్ గాని, మహారాష్ట్ర ప్రభుత్వం గానీ ,కేంద్ర ప్రభుత్వం గానీ సమాధానం ఇవ్వలేదని ఆమె విమర్శించారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ఎందుకు స్పందించడం లేదని విజయ జ్యోతి ప్రశ్నించారు. మహారాష్ట్రలో కొత్తగా చేరిన ఓటర్ల మొత్తం సంఖ్య, ఒక రాష్ట్రం జనాభా అయిన హిమాచల్ ప్రదేశ్ జనాభాకు సమానమని ఆమె వివరించారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను అందించి, ఈ అంశంపై పారదర్శకత తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని వెంటనే విచారణ జరిపించాలని డీసీసీ అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్ : పురపాలక సంఘంలోని పూసలవాడ హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ వ్యాధి నిర్మూలన కోసం చప్పరించే అల్బెండజోల్ మాత్రల్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నులి పురుగులనేవి ప్రేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యత మెరుగవడం జరుగుతుందన్నారు.

# లీకేజీ పైప్ లైన్ పనులు చేపట్టిన అధికారులు



కలసపాడు. మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో హృదయపేట గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద నుండి పైపుల ద్వారా వస్తున్న నీరు కొన్ని రోజుల నుండి తక్కువగా వస్తుండడంతో, గ్రామస్తులు పరిశీలించి చూసి పంచాయతీ సెక్రటరీ రేణుకమ్మకు తెలియపరచగా వెంటనే ఆమె స్పందించి సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు తెలియపరచి వెంటనే తాగునీటి సమస్య లేకుండా మరమ్మత్తులు చేయించాలని ఆమె తెలియపరచడంతో, వెంటనే ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్పందించి లీకేజీ ఉన్నచోట మరమ్మత్తులు చేపించారు. పైపులైను పనులు చేపట్టినందుకు గ్రామస్తులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. మా సచివాలయ పరిధిలో ఉన్న సిబ్బంది, మాకు ఏ అవసరమైన పని ఉన్న వెంటనే చేసి పెడతారని వారు తెలిపారు.

# వసంతోత్సవంగా మారిన జన్మదినోత్సవం

### బీటెక్ రవి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కూటమి శ్రేణులు

### బీటెక్ రవికి శుభాకాంక్షల వెల్లువ




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి జన్మదినోత్సవం సందర్భంగా పులివెందుల తెలుగు దేశం కార్యాలయం జనసంద్రంగా మారింది. ఆత్మీయ నేత బీటెక్ రవి జన్మదినోత్సవం వసంతోత్సవంగా మారింది. ప్రజానేతకు జనస్పందన వెల్లువెత్తడంతో నియోజకవర్గంలో సందడి వాతావరణం నెలకొంది. కేకుల కటింగ్ కార్యక్రమాలతో యువత కదం తొక్కింది. పులివెందుల లో తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు జనం క్యూ కట్టారు. నిరాడంబర జీవితాన్ని ఆస్వాదించే లిపులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) నేడు 55వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తిత్వంతో అశేషంగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రతి ఏడాదిలానే తన జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవడానికే బీటెక్ రవి గారు ఇష్టపడినా, పార్టీ శ్రేణులు, అభిమానులు మాత్రం భారీగా నిర్వహించడానికే మొగ్గు చూపారు. బీటెక్ రవితో ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాణసంచా కాల్చారు. జై బీటెక్ రవి అనే నినాదంతో పులివెందుల నియోజకవర్గం మార్మోగింది. తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా బీటెక్ రవి సైన్యం విజృంభించింది. సామాజిక మాధ్యమాల్లో బీటెక్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ హోరెత్తించారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం నాయకులు బీటెక్ రవికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్కడికక్కడ కేకులు కట్ చేయించారు. పులివెందుల, తెలుగుదేశం కార్యాలయానికి కూటమి శ్రేణులు క్యూ కట్టారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెదేపా కార్యాలయానికి చేరుకున్నారు. పులివెందుల తెలుగుదేశం కార్యాలయ ప్రాంగణం జనంతో కిక్కిరిసింది. అక్కడకు విచ్చేసిన ప్రతిఒక్కరూ బీటెక్ రవి ని నేరుగా కలసి, మనసారా పలకరించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో ఫోటోలు దింగేందుకు ఎగబడ్డారు. యువత సెల్ఫీలు తీసుకున్నారు.

# సురభిలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన



చక్రాయపేట, మేజర్‌న్యూస్: సురభి పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురభి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురభి గ్రామ చుట్టూ పరిసర ప్రాంతాలలో పండిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సదరు మార్కెటింగ్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ప్రతాప్ సహకారంతో కూరగాయలు, గడ్డ జాతి, పండ్లు, ఆకుకూరలతో పాటు వ్యాల్యూ ఆడిషన్ ఉత్పత్తుల అమ్మకం ప్రదర్శనను మొదలు పెట్టామని వారు తెలిపారు. అలాగే ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చిన బాధితులను పిలిచి మీ అనారోగ్యానికి కారణం మీరు తిన్న విషపు ఆహారమే కారణమని వారు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి నవంత్ బాబు మాట్లాడుతూ రైతుల వ్యవసాయ విధానం మారాలి అంతేకాక మనకు ప్రకృతి వ్యవసాయం వ్యవస్థ మన మధ్య ఉండడం మన అదృష్టమన్నారు. అనంతరం ఇక్కడి పరిసర ప్రాంత రైతులు కూరగాయలను ఉత్సాహంతో కొనుగోలు చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనకు వచ్చిన వారు పాత రోజులను గుర్తుకు చేసుకుంటూ సహజ వ్యవసాయ విధానాలను మీ ద్వారానైనా మేము గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సురేష్, ఎం పి హెచ్ డబ్ల్యు రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రత అవసరం డిప్యూటీ డిఇఓ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు పాఠశాలలను సోమవారం ప్రొద్దుటూరు డివిజన్ డిప్యూటీ ఈవో మీనాక్షి సందర్శించారు. తొలుత జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు పాఠశాలలో జరుగుతున్న పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో ఆమె మాట్లాడారు తదుపరి బాలబాలికలను ఆమె పరిశీలించి విద్యార్థులందరికీ వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమని హెయిర్ స్టైల్ విషయంలో తీవ్రంగా హెచ్చరించారు. బాలురు పిచ్చి పిచ్చి హెయిర్ స్టైల్‌లతో పాఠశాలకు వస్తే పాఠశాల ఆవరణంలోనే రజకులను పిలిపించి వారి చేత జుట్టు కత్తిరింప చేస్తానని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా బాలికలు కూడా జుట్టు విరబోసుకుని రాకుండా పద్ధతిగా రెండు జడలు వేసుకుని రిబ్బన్లు కట్టుకొని మరి పాఠశాలకు రావాలని ఆమె తెలియజేశారు. బయట తిరిగే పిల్లలకు పాఠశాలల్లోని విద్యార్థులకు తేడా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రత యూనిఫామ్ సక్రమంగా బడికి వేసుకొని రావడం వలననే తేడా తెలుస్తుందని ఆమె తెలియజేశారు. ఆరోగ్యకరమైన వాతావరణంలోనే విద్యను అభ్యసించాలని అప్పుడే విద్యార్థులు మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఆమె తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌ను ఆమె సందర్శించారు పాఠశాల పరిసరాలను గమనించి పరిశీలించి ఆమె హర్షం వ్యక్తం చేశారు ఉపాధ్యాయులతో మాట్లాడారు మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణలో లోపాలు ఉంటే ఉపేక్షించేది లేదని ఆమె తెలియజేశారు. విద్యార్థులకు చేతివరాత బాగా అలవాడాలని అందుకు పలక బలపమును ఎక్కువగా ఉపయోగించి ఇంటి వద్ద చేయవలసిని వ్రాత ఇవ్వడం వాటిని పరిశీలించడం జరపాలని తెలియజేశారు. విద్యార్థులకు పాఠశాల అనంతరం సాయంత్రం సమయంలో ఒక గంట పాటు చేతి వ్రాతపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు విద్యలో మరింతగా రాణించగలరని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల ఎంఈఓ శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద దళితురాలి భూమిని ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మం డలం చెన్నారెడ్డిపేట దళిత కాలనీకి చెందిన తొగురు. ప్రేమమ్మ భర్త చిన్నయ్య ఎస్సీ మాల కులమునకు చెందిన వారికి 1989. సంవత్సరంలో పేదరాలు అని గుర్తించి బొప్పాపురం గ్రామ పొలం సర్వేనెంబర్ 252 /2 విస్తీర్ణం 2.18 ప్రభుత్వం వారు డికెటి పట్టా పాస్ బుక్ మంజూరు చేసినారు. గతంలో వీరు కూలి పనుల కో సం వేరే జిల్లాకు బ్రతుకుతెరువు కోసం పోతే వారి భూమిని రాత్రి కి రాత్రి కబ్జా చేసి ఆక్రమించుకోవడం జరిగినది. చెన్నారెడ్డిపేట గ్రామానికి చెందిన సిద్ధు గురుమోహన్ రెడ్డి అను అబ్బాయి పేరు పై ఆన్లైన్ చేసి భూమిని ఆక్రమణ చేసుకొని సాగు చేసుకుంటున్నా రు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి వారి భూమిని వారికి తిరిగి ఇప్పించి న్యాయం చేయాలి. మా భూమిని మాకు ఇప్పించమని గత ఆరేడు సంవత్సరాల నుంచి తిరుగుతున్న ఎన్నోసార్లు కలెక్టర్ గారికి ఆర్డిఓ, ఎమ్మార్వోల దృష్టికి తీసుకెళ్లినను మాకు న్యాయం జరగలేదని పేదరాలు కన్నీటిపర్వంతో వారి ఆవేదనను తెలపడం జరిగింది.

# నులిపురుగుల నివారణ మందులు పంపిణీ




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్ కెవలి వారి పర్యవేక్షణలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆరోగ్య సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం స్వప్న మాట్లాడుతూ రక్తహీనత ముక్త భారత్ సాధించడానికి మరియు పిల్లలకు నులిపురుగులు లేని భవిష్యత్తును నిర్ధారించడానికి నిరంతరం ప్రయత్నంలో భాగంగా భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (యన్ డి డి) 2025 ను చేయుటకు స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ పాఠశాల విద్యార్థి, అక్షరాస్యత శాఖ సమన్వయంలో 1నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు, కౌమార దశలో ఉన్న వారిలో నులిపురుగుల ఇన్ఫెక్షన్ భారాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ మందులను పంపిణీ చేయడం జరిగిందని నులిపురుగుల ఉధృతి పిల్లల పోషకాహార స్థితిని దెబ్బతీస్తుందని మరియు పిల్లల శారీరక అభిజ్ఞాన అభివృద్ధి పైన ప్రభావం చూపుతోందని దీనివలన పెరుగుదల మందగిస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మరియు అధ్యాపకులు శారద,జగన్, కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిని ఢీకొట్టిన టూరిస్ట్ బస్సు కేసు నమోదు

చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని శివాలపల్లి గ్రామానికి చెందిన లేబాకు ఎల్లయ్యను టూరిస్ట్ బస్సు డీ కొనగా తీవ్ర గాయాలు కావడంతో అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెన్నూరు పోలీసులు తెలిపారు. జనవరి 31వ తేదీన రాజంపేట బైపాస్ లోని శిల్పా ఎంబ్రాడ్ గార్డెన్స్ వద్ద నుండి ఇర్కాన్ సర్కిల్ వైపుకు టిఫిన్ కోసం నడుచుకుంటూ రోడ్డుకు ఎడవైపున వస్తుండగా ఏపి03 టి సి 7668 నెంబరు గల టూరిస్ట్ బస్సు అల్లంఖాన్ పల్లి సర్కిల్ వైపు నుండి వస్తు ఎల్లయ్యను ఢీకొనగా కిందపడి తలకు శరీరం పై అక్కడక్కడ రక్త గాయాలు అయినట్టు తెలిపారు. కడప రిమ్స్ హాస్పిటల్ నందు అడ్మిట్ అయి తరువాత అక్కడ నుండి జగదీశ్వర్ రెడ్డి న్యూరో కేర్ హాస్పిటల్ నందు అడ్మిట్ డిశ్చార్జ్ అయిన అనంతరం స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



ఖాజీపేట, మేజర్ న్యూస్ : ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసుల వివరాల గురించి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన దొంగతనాల గురించి ప్రత్యేకంగా వాకబు చేశారు. స్టేషన్ రికార్డులని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్‌లోని పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్టేషన్ కి వచ్చే ప్రతి ఫిర్యాదును కూలంకుషంగా పరిశీలించి తగిన న్యాయం చేయాలని, బాధితులతో గౌరవంగా మసలుకోవాలి అని సిబ్బంది ఉత్సాహంతో విధులు నిర్వర్తించి, ప్రజలకు విలువైన, నాణ్యమైన సేవలు అందించడం ద్వారా పోలీసుశాఖకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సి.సి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో సి.సి కెమెరాలను అమర్చుకునేలా చూడాలని ఖాజీపేట, మైదుకూరు సి.ఐలు మోహన్, సయ్యద్ హాషం లకు సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్‌లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని సి.ఐ లకు సూచించారు.పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట ఖాజీపేట సి.ఐ మోహన్, మైదుకూరు అర్బన్ పి.ఎస్ సి.ఐ సయ్యద్ హాషం, సిబ్బంది ఉన్నారు.

# ప్రయాణికుల ప్రయోజనార్థం రైలు సర్వీసులపై చర్యలు తీసుకోండి

### కేంద్ర రైల్వే మంత్రి కి వినతి పత్రాన్ని అందించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని అలాగే కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ని కలిసి ఈ క్రింది వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు సమర్పించడం జరిగినది. చెన్నై-అహ్మదాబాద్ మధ్య నడిచే వారపు రైలు (రైలు నంబర్ -22919/ 22920) రైల్వే ప్రయాణికుల ప్రయోజనార్థం చెన్నై నుండి అహ్మదాబాద్‌కు వెళ్లే రైళ్లను కడప రైల్వే స్టేషన్‌లో తప్పకుండా ఆపేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. - ప్రస్తుతం తిరుపతి నుండి షిరిడి నగరాలకు వారానికి ఒక్కసారి రైల్ సౌకర్యం ఉంది, అలాకాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడీకి రైల్‌ను ఎర్పాటు చేయాలి అని కోరారు. తదనంతరం కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్‌ని కలిసి యుసిఐఎల్‌లో నెలకొన్న సమస్యలపై తన లేక ద్వారా తెలియచేసి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రయాణికుల సౌకర్యార్థంగా రైల్ సర్వీసులు నడిపిస్తామని ఎంపీ అవినాష్ రెడ్డికి హామీ ఇచ్చారు.

# 15 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం చిన్నరంగాపురం లో సోమవారం 15 కుటుంబాలు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తుగూట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చేరికల అనంతరం ఈరోజు బీటెక్ రవి జన్మదిన కారణంగా ఘనంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రగుంట్ల ఆర్‌టిపిపి కాలనీలో చోరీ



యర్రగుంట్ల క్రైమ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని డాక్టర్ ఎం వీ రమణారెడ్డి విద్యుత్ తాప కేంద్రంలోని ఉద్యోగస్తుల క్వార్టర్స్ 6 ఇండ్లలో చోరీ జరిగింది. దీనిపై కలమల్ల పోలీస్ స్టేషన్లో బాధితులు. ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు పరిశీలించారు. బంగారు వెండి నగదు పోయిందని తెలిపిన బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు పరిశీలించారు.

# ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



వల్లూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పైడికాలువ గ్రామంలో అతి పురాతనమైన రాజ్యలక్ష్మి సమేతల చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం ఆలయ వ్యవస్థాపకులు హరి నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి, చెన్నకేశవ స్వామి ఆలయంలో మూలవిరాట్ కు సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు, అనంతరం నక్షత్ర, నవగ్రహ, సుదర్శన హోమాలు, ఆయుష్ హోమము, పుత్ర కామేష్టి యాగము నిర్వహించారు, తదుపరి నేడు 11వ తేదీన మంగళవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ చండీ హోమము మహా మృత్యుంజయ హోమము, కన్య పాశుపత హోమము పార్వతి స్వయంవరం హోమము, లక్ష్మీనారాయణ హృదయ హోమము, తదుపరి సువర్చలాదేవి సమేత హనుమాన్ హోమము, నిర్వహించుచున్నారు, తదుపరి మధ్యాహ్నం శ్రీ కోదండ రామస్వామి మహిళా కోలాటం బృందం కోలాట కార్యక్రమం నిర్వహించబడును, సాయంకాలం నాలుగు గంటలకు వేద పారాయణము, సుబ్రహ్మణ్య హోమము నాగ శాంతి పరిహార అశ్లేష బలి, మంగళ హారతులు స్వామివారి తీర్థప్రసాదాలు వచ్చిన భక్తులతో అందజేయబడును, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును, పెరిన్ దేవి నాట్యాలయము, హైదరాబాద్ వాస్తవిలచే సినీ నంది స్టేట్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ వారి బెస్ట్ సౌత్ ఆఫ్రికా ఇండియన్ డాన్సర్ అవార్డు గ్రహీత డాక్టర్ పేరు అక్షయ బృందం వారిచే కూచిపూడి నాట్యం నిర్వహించబడును, ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కాగలరని ఆలయ వ్యవస్థాపకుడు హరి నారాయణ స్వామీ తెలిపారు..



# రెండు బైకులు ఢీ : వ్యక్తి మృతి



కేవిపల్లి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం, ముదుపులవేముల పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహమ్మద్ భాష (33) అక్కడికక్కడే మృతి చెందినట్లు పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ తెలిపారు. పీలేరు నుంచి కేవీ పల్లి మండలం సొరకాయల పేటకు బైకుపై బయలుదేరిన మహమ్మద్ బాషాకు ఎదురుగా వచ్చిన బైకు ఢీకొందన్నారు. హెల్మెట్ లేనందున ఈ ప్రమాదం జరిగిందని సీఐ తెలిపారు. కాగా కొడుకు మృతి తో తల్లి ఆర్తనాదాలు చూపారులను కలచివేశాయి.

# ఘనంగా మీనాక్షి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### పేదప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలని సూచనలు



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలో సొసైటీ కాలనీ నందు మీనాక్షి మల్టీ స్పెషాలిటీ సూపర్ హాస్పిటల్‌ను మదనపల్లి శాసన సభ్యులు ఎం.షాజహాన్ బాషా సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జి.మల్లికార్జున,డాక్టర్ ఎం.వి. సాయి నిహారికలు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీనాక్షి హాస్పిటల్ ప్రజలకు అన్నిరకాల వైద్యసేవలను ప్రసిద్ధిగాంచిన వైద్యులు అందజేస్తారన్నారు.ముఖ్యంగా శస్త్రచికిత్స,ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయు) మరియు ఆక్సిజన్,ఫిజియోథెరపీ,డయాలసిస్ వంటి వైద్యసేవలు అధునాతన పద్ధతిలో అందుబాటులో ఉన్నాయన్నారు.అనంతరం డాక్టర్ జి.మల్లికార్జున,డాక్టర్ ఎం.వి.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అధునాతన,మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ప్రారంభించబడిందన్నారు.మదనపల్లి పరిసర ప్రజలకు సమర్థవంతమైన వైద్యసేవలు అందించడం,సమీప గ్రామాల్లోనూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మా ఏకైక లక్ష్యమన్నారు.మా ఆస్పత్రి నందు ఆర్థికంగా,సామాజికంగా పేదలకు కూడా సాధారణ ఫీజులకే వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.అదేవిధంగా ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనసభ్యులు,హాస్పిటల్ మేనేజ్మెంట్,వైద్య బృందం,మరియు ఇతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, బలిజ సేవా సమితి నాయకులు బిపిఎల్ విజయ్ కుమార్,రాజ్ భవన్ రాజా,బెల్లె రెడ్డి ప్రసాద్,జంగాల శివరాం,పూల నాగరాజు,సోమశేఖర్ మరియు కూటమి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నులిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

తాళ్లపల్లి పిహెచ్సి హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా



వేంపల్లె, మేజర్‌న్యూస్: నులిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తాళ్లపల్లి పిహెచ్సి హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా సూచించారు. సోమవారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ఆమె మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపు రుగులను నిర్మూలించవచ్చున్నారు. 1-2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్రను పొడి చేసి నీటిలో కలిపి వేయాలన్నారు. 2-3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలన్నారు. అలాగే 3-19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలినంతరం నీరు త్రాగాలన్నారు. నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కూరగాయలు, పండ్లు శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎం నాగస్వర్ణ, ఆశాలు పాల్గొన్నారు.

# రైతులు తమ భూమికి ఐడి నమోదు చేసుకోవాలి

ఉద్యాన సహాయకులు షేక్ బరకతుల్లా



కాశినాయన, మేజర్‌న్యూస్ : అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామ పంచాయతీలోని రైతులు ప్రతి ఒక్కరూ తమ భూమికి ఐడి నమోదు చేసుకోవాలని ఉద్యాన సహాయకులు షైక్ బరకతుల్లా తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చునన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు. రైతు తమ ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రతి రైతు వారి భూమికి తప్పనిసరిగా ఆధార్ కార్డు లింక్ అయి ఉండాలని తెలిపారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉన్న యడల గ్రామ ఉద్యాన సహాయకులు షైక్ బరకతుల్లా 7013194142 ఫోన్ నెంబరుకు కాల్ చేయ వలసిందిగా ఆయన కోరారు.

# దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు



వేంపల్లి, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సోమవారం ఆ పార్టీ చక్రాయ పేట మండల యువ నాయకుడు సురభి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక పట్టణంలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు.ఇందులో వృద్ధులకు , అనాధలకు పండ్లు, బిస్కెట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కార్యకర్తలు, రెడ్డి కిరణ్, రెడ్డిబాబు, మల్లేపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నట్లు రవిశంకర్ తెలిపారు.

# అక్రమ మద్యం స్వాధీనం

చెన్నూరు మేజర్‌న్యూస్: చెన్నూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు తన సిబ్బందితో కలిసి చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రామచంద్రయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెన్నూరు ఇన్స్పెక్టర్ తెలిపారు. మండలంలోని పాలంపల్లె గ్రామం వద్ద అతనిని అరెస్టు చేసి అతని వద్ద 8 హనీ బీ 180 ఎంఎల్ ప్లాస్టిక్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నులి పురుగు నివారణ దినోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో-మీనాక్షి



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం యర్రగుంట్ల మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ డిప్యూటీ ఈవో మీనాక్షి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాల్గొన్నారు. విద్యార్థులకు ఈ టాబ్లెట్లను అందించి ఈ టాబ్లెట్లు వేసుకోవడం ద్వారా విద్యార్థుల కడుపులో ఉన్నటువంటి నులి పురుగులు నశిస్తాయని, తద్వారా విద్యార్థులకు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ జోష్నా, డాక్టర్ ప్రియాంక, ఎర్రగుంట్ల ఎంఈఓ శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి మరియు సూపర్వైజర్ ఓబులేసు పాల్గొన్నారు. అనంతరం ఎర్రగుంట్ల ఎంఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులే భావి భారత పౌరులుగా ఆరోగ్యకరమైన సమాజాన్ని తద్వారా ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించగలరని ఆయన తెలియజేశారు అంతేకాక ఒక్కొక్క టాబ్లెట్ 15 రూపాయలు విలువ కలిగి ఉంటుందని ఇటువంటి టాబ్లెట్లను విద్యార్థుల కోసం ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా అందిస్తుందని కాబట్టి విద్యార్థులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఏరువ పెద్దయ్య స్వామి తిరుణాల ఉత్సవాలు



కలనపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పాత రామాపురంలోని సగిలేరు ఒడ్డున వెలసిన ఉన్న శ్రీ ఏరువ పెద్దయ్య పెద్దయ్య స్వామి ఆలయంలో తిరుణాల మహోత్సవం ఘనంగా నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. తిరుణాల సందర్భంగా భజన కోలాటం సాంస్కృతి కార్యక్రమాలు ఘ నంగా నిర్వహించారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కుమారుడు పోతులూరయ్య స్వా మి ప్రియ శిష్యుడుగా గుర్తింప బడిన" పెద్దయ్య స్వామి " జీవసమాధి అయినప్పటి నుండి నేటి వరకు ప్రతి ఏటా శ్రీ ఏరువ పెద్దయ్య స్వామి వారసులు స్థానికులు, భక్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు జరుపుకోవడం ఆనవా యితీ అని ఆలయ పీఠాదిపతి యేరువ చిన్న పెద్దయ్య వివరించారు. ఈ తిరుణాల కు గ్రామ స్తులు ఇతరులు చాలామంది సహకరించారు. ఏరువ పెద్దయ్య స్వామి తిరుణాలకు వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేశారు. తిరు ణాల సంద ర్భంగా ఎక్కడ ఎలాంటి సమస్యలు పొరపాట్లు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కలసపాడు ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# 16న భూతపురి 88వ జయంతి, 23వ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం



కడప సిటీ, మేజర్‌న్యూస్: 'మహాకవి' 'శతావధాని' డా.. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్, అల్లసాని పెద్దన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 16న భూతపురి 88వ జయంతి, 23వ సాహిత్య పురస్కార ప్రదానోత్సవాన్ని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, కార్యదర్శి డా. భూతపురి శివరామ సురేంద్ర శర్మ తెలిపారు. డా. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ బహుముఖ ప్రతిభాశాలి అని, కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారన్నారు. అయిదు దశాబ్దాలపాటు సాహితీసేవ చేసి పరమార్థశ్రీ, శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, శ్రీకృష్ణ రక్షణమ్, భూతపురి రామాయణం వంటి అనేక మహాకావ్యాలు రచించారన్నారు. 16వ జరిగే ఈ కార్యక్రమానికి డా. వై.యస్.ఆర్. ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.విశ్వనాథ కుమార్ సభాధ్యక్షులుగా, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. ప్రధానవక్తగా 'మహామహోపాధ్యాయ' ప్రాచార్య శలాక రఘునాథ శర్మ, గౌరవ అతిథులుగా ఆకాశవాణి పూర్వ సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, ఆత్మీయ అతిథులుగా యోగివేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, డా. పెనుబాల ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ డా. పెనుబాల చంద్రశేఖర్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా డా. భూతపురి 23వ స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త 'భారత భారతి' పుత్తా పుల్లారెడ్డికి అందజేయనున్నట్లు, ఆయనను రూ.10,116 నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తున్నట్లు తెలియజేశారు.

# ఆితుల భూమిని ఆక్రమిస్తున్నా. పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం దూలం వారి పల్లి దళిత కుటుంబానికి చెందిన ఒద్దేపోగు దానమ్మకు కొండపేట గ్రామ పొలంలో 1.50 ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అయితే తమ భూమిని ఆక్రమించేందుకు కొండపేటకు చెందిన బసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యం చేస్తున్నాడని వారు ఆరోపించారు. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా స్పందించకుండా.. వారికే వత్తాసు పలుకుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వైవీయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలతాలు విడుదల



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల బీఏ,బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీసీఏ 1,3,5 సెమిస్టర్ల పరీక్షా ఫలితాలను విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధానాచార్యులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి, కులసచివులు ఆచార్య పి. పద్మ, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావుతో కలసి విడుదల చేశారు. సోమవారం వైవీయూలోని తమ చాంబరులో ఫలతాలను వీసీ పరిశీలించారు.అనంతరం ఉపకులపతి ఫలితాలను విశ్లేషిస్తూ నవంబరు లో ఈ పరీక్షల్లో పరీక్షలు జరిగాయన్నారు. ఫస్ట్ ఇయర్ బీఏ, బీకాం, బీఎస్సీ, బి బి ఏ, బి సి ఎ కోర్సులలో 7,077 మంది పరీక్షలకు హాజరు కాగా4, 484 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 63.36 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. మూడో సెమిస్టర్ డిగ్రీ పరీక్షలకు అన్ని గ్రూపులు కలుపుకొని 6,075 మంది పరీక్షలకు హాజరు కాగా 3,851 ఉత్తీర్ణులయ్యారన్నారు. 63.39 శాతం ఫలితం నమోదైందన్నారు. డిగ్రీ ఐదో సెమిస్టర్ కు సంబంధించి అన్ని గ్రూపులు కలుపుకొని 4,859 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3,782 విద్యార్థులు ఉత్తీర్ణతతో 77.83 శాతం ఫలితాలు నమోదయ్యాయని తెలిపారు. త్వరితగతిన పరీక్షా ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని వీసీ అభినందించారు. విద్యార్థులు ఫలితాల కోసం https:www.yvuexams.in/ results. aspx అనే వెబ్సైట్ ను సందర్శించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేఎస్ వి.కృష్ణారావు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహ పరీక్షల అధికారులు డా. మమత కుమారి, డా.కనుసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇంటింటా న్యాయ ప్రచారంలో ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తింపు






కడప, మేజర్‌న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు, నివారణ కొరకు ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 24 వరకు ఇంటింటి న్యాయ ప్రచారము నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా 46 టీంలను ఏర్పాటు చేయడం జరిగినది. ఒక్కొక్క టీం లో ఒక ప్యానల్ న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటరీ, ఒక ఏఎన్ఎం, ఒక ఆశా వర్కర్, ఒక అంగన్వాడి వర్కర్, ఒక వైద్యాధికారి, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు. ఈ టీం ఇంటింటా న్యాయాన్ని ప్రచారం నిర్వహించి అర్హులను గుర్తించడం జరుగుతుంది. వారికి తగు సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ సదవకశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి, వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, బాల్య వివాహాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఈ ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 4586 గృహాలను విజిట్ చేయడం జరిగినది అందులో 80 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తించడం జరిగినది. వారికి కడప మరియు ప్రొద్దుటూరులో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రమును సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.

# వైవీయూ దూరవిద్యలో కూచిపూడి భరతనాట్యం సర్టిఫికెట్ కోర్సులు

## ఒప్పందం కుదుర్చుకున్న వైవియు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో దూరవిద్య కేంద్రం (సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్) ద్వారా కూచిపూడి, భరతనాట్యం కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి సమక్షంలో కులసచివులు ఆచార్య పుత్తాపద్మ , ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, ఆచార్య తప్పెట రామప్రసాద్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ బాబు ధర్మవరం కూచిపూడి కళా కేంద్రం కార్యదర్శి కె.ఎల్. కళ్యాణ్ చక్రవర్తి, అధ్యక్షులు కె. మంజుల, గౌరవ సలహాదారు నటరాజ కృష్ణమూర్తి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సిలర్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ ద్వారా ఏడాది వ్యవధిగల సర్టిఫికెట్ కోర్సులు దూరవిద్య ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ కోర్సులను దూర విద్య ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. భవిష్యత్తులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా ఒప్పందంలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో “జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ టి సురేష్ బాబు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా శరత్ కుమార్ ఎన్నిక

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా జిల్లా కార్యదర్శి శరత్ కుమార్‌ను ఎన్నిక చేశారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 6,7,8 తేదీలలో యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు జరిగాయన్నారు ఈ సభలలో తమను ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ,కొప్పర్తి పారిశ్రామిక వాడ కారిడార్ ను ఏర్పాటుకు రాష్ట్ర,జిల్లాలోని నిరుద్యోగుల సమస్యలు, యువత హక్కుల పైన భవిష్యత్ కార్యాచరణ వేదికగా మహాసభలు జరిగాయని తెలిపారు. ఈ మహాసభల వేదికగా రాష్ట్రంలోని రెండు లక్షల 50 వేల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగమా లేక ఉపాధి మరియు యువత హక్కుల పైన పోరాడతామని వారు పేర్కొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన భూపేష్ రెడ్డి

## రైతుల అభ్యున్నతే ముఖ్యమంత్రి లక్ష్యం ..

## టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి





జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ కార్యాలమ ఆవరణంలో సోమవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ భూపేష్ రెడ్డి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, రైతుల పంటలకు మద్దతు ధర అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన మేర ఉచిత విద్యుత్తు అందించి భవిష్యత్తులో రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి రాష్ట్ర రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి అమలవుతున్న వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ తదితర సంక్షేమ పథకాల అమలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు రాష్ట్రం కసరత్తు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు నిర్వహణ మరియు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం పై తదితర కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారులకు ఆటో పార్కింగ్‌ను ఏర్పాటు చేయండి: ఎఐటియుసి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ సచివాలయం వద్ద సోమవారం ఏఐటియుసి, బి కేఎంయు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండుగోలమణి ముఖ్య అతిథిగా హాజరై కోడూరు పట్టణానికి హైవే రోడ్డు లేనందువల్ల పెద్ద పెద్ద వాహనాలు టౌన్ మార్గమున పోవడంతో ద్విచక్ర వాహనదారులకు ప్రజలకు వికలాంగులకు వృద్ధులకు కాలేజీ విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని ఆయన ఆవేదన చెందారు. తక్షణమే ద్విచక్ర వాహనాలకు కోడూరు పట్టణంలో పార్కింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో హైవే రోడ్డు లేకపోవడంతో చాలా ప్రమాదాలతో చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జ్యోతిచిన్నయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రైల్వే కోడూరుకు బైపాస్ రోడ్డు లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఆటోవారికి, ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ ను ఏర్పాటు



చేయాలని జ్యోతి చిన్నయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ, రాధాకృష్ణ రాజశేఖర్ ఎఐవైఎఫ్ నరసయ్య మల్లికా వెంకటరమణ, కే వెంకటరమణ కటారి గోపాల్ చందు బాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

– సిపిఐ,బికేఎంయు నాయకుల డిమాండ్ – సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలను ఇవ్వాలని,అర్హులైన పేదలందరికీ వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బికేఎంయు జిల్లా కార్యదర్శి కృష్ణప్ప,తంబళ్లపల్లె, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శులు మనోహర్ రెడ్డి,మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మరియు ఇంటి నిర్మాణ ఖర్చు రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేదని,తెలుగుదేశం నాయకులు తమ పార్టీ సభ్యత్వం తీసుకున్న వాళ్లకు మాత్రమే ఇంటి స్థలాలు ఇస్తామని,తమ కార్యకర్తలకు మాత్రం ఇండ్లు ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని,నిజమైన గ్రామీణ పేదలకు ఇళ్లను దూరం చేస్తున్నారని ఆరోపిం చారు.ప్రభుత్వం రాజకీయాల కతీతంగా అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని,ఇదివరకే సిపిఐ ఆధ్వర్యంలో వేల అర్జీలను ఎంఆర్ఓ కార్యాలయాల్లో, సబ్ కలెక్టర్ కార్యాలయాలకు అందించడం జరిగిందని,ఈ అర్జీలు అన్నింటిని విచారణ చేసి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిదో విడత భూపంపిణీ నిర్వహించినప్పటికీ మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాలలో ఎనిమిదో విడత భూపంపిణీ చేపట్టలేదని,తక్షణమే తంబాలపల్లి మదనపల్లి నియోజకవర్గంలో ఎనిమిదో విడత భూ పంపిణీ చేపట్టి,అర్హులైన నిరుపేదలందరికీ వ్యవసాయ భూమిని రెండు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మొలకలచెరువు మండలం కార్యదర్శి అంజనప్ప, తంబయ్య శేట్టి,నారాయణస్వామి,మల్లికార్జున,శంకర,మదనపల్లి నాయకులు మాధవ్,రెడ్డి,హరి,శంకరమ్మ,లక్ష్మీదేవి,నిజాం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి విధులకు హాజరైన పీలేరు ప్రభుత్వ వైద్యశాల సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు, అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని 100పడకల ప్రభుత్వం ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ ప్రతి రోజూ మద్యం సేవించి విధులకు హాజరవుతున్నాడు. ఈ విషయంపై నిలదీస్తే సెక్యూరిటీకి వత్తాసు పలుకుతున్నారు .డ్యూటీ డాక్టర్ మరియు సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ వైద్యశాల పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల పీలేరులో సెక్యూరిటీ గార్డు విధుల్లో ఉండాల్సిన సమయంలో మద్యం సేవించి హాజరైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇది అత్యంత బాధాకరమైన విషయం అని ఒక వైపు రోగుల ప్రాణాలను రక్షించాల్సిన హాస్పిటల్లో భద్రతా సిబ్బంది ఇలా ప్రవర్తించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.ఇందులో మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సదరు సెక్యూరిటీ తాగి విధుల్లో ఉన్నా, డ్యూటీ డాక్టర్ మరియు కొంతమంది సిబ్బంది అతనికి మద్దతు తెలిపారు.ఇది హాస్పిటల్లో నిబద్ధత లేకపోవడాన్ని శ్రమశక్తిని నిర్లక్ష్యం చేయడాన్ని సూచిస్తుంది.ఇలాంటి నిర్లక్ష్య చర్యలు రోగుల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పుగా మారతాయి హెచ్చరించారు. కాబట్టి, విధులకు తగిన గౌరవం లేకుండా వ్యవహరించిన సెక్యూరిటీ గార్డు, అలాగే అతనికి మద్దతు తెలిపిన డ్యూటీ డాక్టర్ ఇతర సిబ్బందిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.ఇలాంటిసంఘటనలు భవిష్యత్తులో



పునరావృతం కాకుండా,హాస్పిటల్లో క్రమశిక్షణ పెంపొందించేందుకు కఠినమైన నిబంధనలను అమలుచేయాలనిపత్రికముఖంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు. సిబ్బంది తీరు మారకపోతే భవిష్యత్తులో ముఖ్యమంత్రి మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయిసంపత్‌కుమార్,నాయకులు ఇమ్రాన్, యశ్వంత్, సురేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానానికి మించిన విలువైన సహాయం ఏదీ లేదు



డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** నిన్న రాత్రి 12:30 గంటల సమయంలో అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఓ ప్రైవెట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పావని అనే స్త్రీకి రక్తం(AB+)రక్తము అవసరం అనిపేషంట్‌కుటుంబ సభ్యులు బ్లడ్‌మోటీ వేటర్ డాక్టర్ స య్యద్ మైనుద్దీన్ సంప్రది ంచగా మక్ సూద్ అనే యువ కుడు చే వెంటనే స్పందించి దీప బ్లడ్ బ్యాంక్ కి నందు (AB+) రక్తము దానము చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కమిటి సభ్యులు అబుజర్, సమీర్, మహ మ్మద్ పాల్గొన్నారు.నేను పిలవగానే వచ్చి వెను వెంటనె స్వచ్ఛంద ముగా రక్తదానము చేసిన రియల్ హీరో మక్ సూద్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు

# రేపు శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం

– ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వెల్లడి



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,వాల్మీకిపురంలో వెలసిన శ్రీకార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయము పడమర పొలిమేర ధర్మపథం నందు రేపు మాఘ పౌర్ణమి సందర్భంగా ఉ 9:00 గంటలకు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం,సా 5–30 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణము,అనంతరం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి వారికి ఆకుపూజ,సింధూర పూజ,వడమాల సమర్పణ వంటి పూజలు విశే షంగా నిర్వహింపబడునని,ఈ పూజాకార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న వితరణ జరుగునని షిర్డీ సాయి సాలిగ్రామ తిరునారాయణాధార్మికసేవాట్రస్ట్‌వ్యవస్థాపకులు,ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామశ్రీనివాసాచార్యులుతెలిపారు.మరిన్నివివరాలకు 6301565571,9985411591,9985733810నెంబర్లనుసంప్రదించాలని కోరారు

# రైతులు ఏపీఎఫ్ఆర్ పోర్టలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలి

– మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ సూచన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ ద్వారా పట్టదారులైన రైతుల వివరాలు అగ్రి స్టాక్ ఏపీఎఫ్ఆర్ (ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ) అను పోర్టల్ నందు నమోదు చేసుకున్న రైతులకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య జారీ చేయబడుతుందని మదనపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లా డుతూ ఏపీఎఫ్ఆర్ సంఖ్య ద్వారా కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే వివిధ సంక్షేమ పథకాలు,పీఎంకిసాన్,ప్రభుత్వ రాయితీలు, ఎరువులు, విత్తనాలు,సూక్ష్మ సేద్యం,రైతురుణాలమంజూరుమొదలైనపథకాలకు వాటికి అనుసంధానం చేయబడుతుందన్నారు.కావున రైతులందరూ తమకు సంబంధించిన 1–బి,ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా,రేషన్ కార్డు ఆధార్ అనుసంధానం కలిగిన మొబైల్ ఫోనుతో సహా తమ రైతు సేవా కేంద్రం సిబ్బందిని వెంటనే సంప్రదించాలని సూచించారు.ఈ రిజిస్ట్రేషన్ కొరకు రైతు స్వయంగా వచ్చి ఆధార్‌ఈ–కేవైసీద్వారా నమోదు చేసుకోవలసి ఉంటుందని వెల్లడించారు